
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 6 మే 2026

# ప్రభుత్వ నిర్దేశించిన సర్వేల్లో పంచాయతీ సెక్రెటరీల జి ఎస్ డబ్ల్యూ అధికారుల పనితీరు అధ్వానం

- గ్రామ పంచాయతీ సెక్రటరీల వార్డులో హౌస్ హోల్డ్ మ్యాపింగ్ శూన్యం,
- ప్రభుత్వ నిర్దేశించిన సర్వేల్లో పురోగతి అంతంత మాత్రమే
- జి ఎస్ డబ్ల్యు లో ప్రభుత్వ సేవలు సక్రమంగా ప్రజలకు చేరడం లేదని
- ఆగ్రహం వ్యక్తం చేసిన జి ఎస్ డబ్ల్యూ జిల్లా అధికారి

కూడేరు, మే 5 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామ పంచాయతీ సెక్రటరీలు మరియు సచివాలయ అధికారులుతో మంగళవారం రోజున జిఎస్డబ్ల్యు జిల్లా అధికారి నసరా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ పరిధిలోని వార్డులో హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ల్లో ప్రభుత్వం నిర్దేశించిన సర్వేల పురోగతిపై ఆరా తీశారు. అలాగే గ్రామ సచివాలయ అధికారులు విధులకు హాజరైన బయోమెట్రి, ఫేస్ యాప్ లను పంచాయతీ సెక్రటరీలు సక్రమంగా మానిటర్ చేస్తున్నారా లేదా అని పంచాయతీ సెక్రటరీలను అడిగారు. జి ఎస్ డబ్ల్యూ జిల్లా అధికారి అడిగిన ప్రశ్నలకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇవ్వకపోవడంతో



జి ఎస్ డబ్ల్యూ అధికారి పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం ద్వారా గ్రామ సచివాలయంల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు గ్రామ ప్రజలకు ప్రభుత్వ సర్వీసులు (సేవలు) సక్రమంగా అందడం లేదని మీ సమాధానాల్లోనే తేటతెల్లమవుతుందని మరి పంచాయతీ సెక్రటరీలు ఏం చేస్తున్నారని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో విఫలమైతే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ సచివాలయాల్లో కూడేరు-1, కూడేరు-2, పి. నారాయణపురం, మరుట్ల సచివాలయల పరిధిలో వార్డుల్లోనే హౌస్ హోల్డ్ మ్యాపింగ్లు 71 శాతం పురోగతి సాధించడం పై వారిని అభినందించగా మిగతా గ్రామ సచివాలయంల్లో ఇప్పేరు , గొటుకూరు, సర్వేల యొక్క పురోగతి అధ్వానంగా ఉందని ఆయా పంచాయతీ సెక్రెటరీల పై జిఎస్డబ్ల్యు జిల్లా అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ సచివాలయ పరిధిలోని వార్డులో హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సక్రమంగా చేయకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు అందకుండా ఆయా గ్రామాల్లో వార్డుల్లో ప్రజలు నష్టపోవడం జరుగుతుందని గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ గానీ, సచివాలయ అధికారులు కానీ, ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదేవిధంగా గ్రామ సచివాలయల పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన పురోగతి సాధించలేకపోవడంపై గ్రామ సచివాలయాల పర్యవేక్షణ అధికారిగా ఎంపీడీవో ఏం చేస్తున్నారని ఎంపీడీవో పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వార్డ్ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ పురోగతి, ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలపై పురోగతి సక్రమంగా లేకపోతే మాత్రం సంబంధిత మండల అభివృద్ధి అధికారి పై మరియు గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రెటరీలపై చర్యలు తప్పవని జి ఎస్ డబ్ల్యూ జిల్లా అధికారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జి ఆర్ డబ్ల్యు జిల్లా అధికారి నసరారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ, మండల జి ఎస్ డబ్ల్యూ అధికారి జిలాన్ భాష పాల్గొన్నారు

## తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

శింగనమల, మే 5 (అనంత ప్రభ)
ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు ఆధ్వర్యంలో సింగనమల డిప్యూటీ తాసిల్దార్ డి సూర్య ప్రతాప్ వినతి పత్రం అందించడం జరిగినది.
ఈ సందర్భంగా
జిల్లా రైతు సంఘం అధ్యక్షులు

డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,

రాష్ట్రంలో రబీ సీజన్లో సుమారు 13 జిల్లాలో 12.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారు. మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు రూ॥2,400లు మద్దతు ధర ప్రకటించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ మారి క్వింటా మొక్కజొన్నను రూ॥1,700లోపు కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల క్వింటాకు రూ॥ 700 చొప్పున ఎకరానికి రూ॥21 వేల నష్టం వస్తున్నది. మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి. మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదు.
ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కజొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. కానీ ఇంతవరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు. వ్యత్యాసం ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే ఈ క్రింద చర్యలు చేపట్టి



మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని
డిమాండ్స్

1) రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
2) ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి క్వింటా మొక్కజొన్నను రూ॥2,400లకు మార్ఫెడ్,నా ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి.
3) ఇప్పటికే మార్కెట్లో అమ్ముకొని నష్టపోయిన రైతాంగానికి ధరల వ్యత్యాస పథకాన్ని అమలు చేయాలి.
4) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం మొక్కజొన్నను వ్యాపారస్తులు కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున డిమాండ్ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయకార్మికసంఘం మండల అధ్యక్షులు మునుస్వామి, మరియు రైతు సంఘం నాయకులు గోపాలకృష్ణ,జయరాం నాయక్ ,రమణయ్య, లక్ష్మయ్య, అనుమప్ప, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## రైతులకు నీరు అందిస్తున్నాము వైసీపీ ఆరోపణలు నిరాధారం

యాడికి, మే 5 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని రైతులకు నీరు అందిస్తున్నామని వైసిపి ఆరోపణలు నిరాధారమని యాడికి టిడిపి మండల నాయకులు తెలిపారు. మంగళవారం యాడికి మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ,
రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పంచాయతీ మోటార్ ద్వారా 24 గంటల విద్యుత్ సరఫరాతో కత్తిమానుపల్లి, ఓబులాపురం, ఉప్పలపాడు, రామన్న గుడిసెలు తదితర గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది కలగకుండా బోరు నీటిని గృహ అవసరాలకు మళ్లించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవి ముందుగానే కాలువలు, చెరువులు, చెక్డ్యామ్‌లను శుభ్రం చేయించి రైతులకు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకున్నామని, గండికోట, ప్రాజెక్టుల ద్వారా కూడా తగిన నీరు అందిస్తున్నామని, మండల పరిధిలో ఎక్కడైనా



త్రాగునీటి సమస్య తలెత్తితే 24 గంటల్లో పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావం తక్కువగా ఉన్నప్పటికీ, ముందస్తు చర్యలతో యాడికి ప్రాంతంలో నీటి కొరతను నియంత్రించామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని వైసీపీ నేతలు ప్రతిపక్షంలోకి వచ్చాకే రైతుల సమస్యలు గుర్తొస్తున్నాయని విమర్శించారు. బోరు బావుల్లో భూగర్భ జలాలు ఎండిపోతుండడంతోనే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండకూడదని ప్రభుత్వం జలదార కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరంపురం నీలకంత, రూపునేని రాజశేఖర్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## పెద్దకడబూరులో సిఎస్ఐ చర్చి ప్రతిష్ట ఘనంగా - జై భీమ్ ఎమ్మార్పీఎస్ నేతలకు ఘన సన్మానం

మంత్రాలయం, మే 5 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం, పెద్దకడబూరు మండలం, పెద్దకడబూరు గ్రామంలో నేడు సిఎస్ఐ చర్చి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ముత్తు సుమాల మాదిగ, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షుడు శవాల బుజ్జిబాబు మాదిగ, గౌరవ అధ్యక్షుడు పెద్దముష్టి అబ్రహాం పాల్గొన్నారు. వీరిని గ్రామంలో డప్పులతో ఊరేగింపు చేసి, బాణసంచా పేల్చి, శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు మండల ఇన్‌చార్జి మంచోది రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు మంచోది దుబ్బన్న (కుమార్) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఎస్ఐ చర్చి ప్రతిష్ట కార్యక్రమం భక్తి భావాలను ప్రతిబింబించేలా భారీ జనసమూహంతో నిర్వహించబడిందని తెలిపారు. యేసుక్రీస్తు శాంతి, ప్రేమకు ప్రతీక అని, ప్రతి కుటుంబానికి శాంతి, సమాధానం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు గ్రామ నాయకులు, నందవరం మండల ఇన్‌చార్జి చింపిరి చిన్న పోద్దప్ప, మండల ప్రధాన కార్యదర్శి



సేవల శాంతిరాజు, మండల నాయకుడు భాస్కర్, ఎమ్మిగనూరు టౌన్ ప్రధాన కార్యదర్శి సంధ్యపోగు హనుమంతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్న రఘు మేడ్జ్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

ధర్మవరం, మే 5 (అనంత ప్రభ)
ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్న రఘు మేడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి ఏవో కుప్రాకు గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగల్లో తొక్కి అకాడమికర్ ప్రారంభం కాకున్న ముందే పట్టణంలోనూ మరియు పరిసర ప్రతి గ్రామానికి వెళ్లి గడపగడప తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తున్న రఘు మేడ్జ్ పాఠశాలపైన తక్షణమే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తు ప్రచార బ్యానర్లతోనూ రంగురంగుల కరపత్రంలో సైనిక్ స్కూల్, నవోదయ, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, ఐఐటి,జేఈఈ,నీట్, ఒలంపియాడ్ వంటి



పేర్లతో విద్యార్థులను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను వంచన చేస్తున్నారు ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని. డిమాండ్ చేశారు లేనిపక్షంలోన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు నందకిషోర్, గుణవరుణ్, ఏఐఎస్బి నాయకులు మురళి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

AP 4PG 6 - 5- 2026 wednesday qxp_Layout 1 05-05-2026 09:22 PM Page 2



## శ్రీ పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న బాల రమేష్ బాబు



యాడి,కి మే 5 (అనంత ప్రభ )
యాడికి మండలం పిన్నేపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన ఓరేగంటి లక్ష్మిరెడ్డి ఆహ్వానం మేరకు యాడికి మండల వైసిపి సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు జాతరలో పాల్గొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరు రాజగోపాల్ రెడ్డి, రాయల చెరువు పారిశ్రామికవేత్త రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెన్నపూస వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానందరెడ్డి, వేళ్ళబోయిన వెంకటేష్, చందన శివ, కోడూరు సుబ్బారెడ్డి, జూటూరు భాస్కర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కొండారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎరుకలప్ప, రంగారెడ్డి, నాగేంద్ర, శ్రీన తదితరులు కూడా శ్రీ పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు

## టిడిపి కార్యాలయంలో చాంద్ బాషా జన్మదిన వేడుకలు



యాడికి, మే 5 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కార్యకర్త సెల్ పాయింట్ చాంద్ బాషా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి చాంద్ బాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది , టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, తిరంపురం నీలకంఠ, మాయకుంట్ల నారాయణస్వామి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మే 5 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. తాడిపత్రికి చెందిన జక్కా లక్ష్మీదేవి రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త జక్కా లక్ష్మీనారాయణ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి సేవాభావంతో అన్నదానం నిర్వహించినందుకు జక్కా లక్ష్మీనారాయణ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు

## పాలీసెట్‌లో విజన్ విద్యార్థుల అత్యున్నత ప్రతిభ



యాడికి, మే 5 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థల విద్యార్థులు ఏపీ పాలీసెట్ 2026 ఫలితాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నాణ్యమైన బోధనతో విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చుతున్న విజన్ సంస్థకు ఈ ఫలితాలు మరో మైలురాయిగా నిలిచాయి. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో ఆకుల స్వరూప్ తేజ 120 మార్కులకు గాను 105 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 1602వ ర్యాంకు సాధించాడు. బండి శరణ్ సాయి 99 మార్కులతో 2829వ ర్యాంకు, రామ్ చరణ్ 99 మార్కులతో 2853వ ర్యాంకు, చిత్ర వర్షిణి 98 మార్కులతో 3225వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటారు. బలభద్ర నేహా 96 మార్కులతో 3778వ ర్యాంకు, తనూజా 95 మార్కులతో 4101వ ర్యాంకు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా విద్యార్థుల కృషిని అభినందించిన విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెలుగు (ఎస్ హెచ్ జి ల)కు రుణపరపతి పై అవగాహన నిర్వహించిన డిఆర్డిఏ పిడి శైలజ



కూడేరు, మే 5 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం రోజున (డి ఆర్ డి ఏ) వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ మహిళా సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేజర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో వెలుగు పీడీ శైలజ మాట్లాడుతూ మహిళా సంఘాలకు సభ్యులు కు ఎటువంటి వ్యక్తిగత షూరిటీ లేకుండా ప్రభుత్వ గ్యారెంటీతో సంఘాలకు అందిస్తున్న డి ఆర్ డి ఏ మరియు బ్యాంకులు రుణ పరపతి సౌకర్యాలను మహిళా సంఘాలు సభ్యుల సమన్వయంతో బ్యాంకు లింకేజీ, మరియు శ్రీనిధి, ఉన్నతి తదితర రుణ సౌకర్యాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని రికవరీ సక్రమంగా ఉండేలాగా చూసుకోవాలని ఆమె అన్నారు. మహిళా సంఘాలు ఇదివరలో పొందినటువంటి లోన్ల చెల్లింపులు సక్రమంగా ఉండేలా సరి చూసుకోవాలి, రికవరీలు సక్రమంగా లేనట్టయితే తోటి సంఘాలకు ఇబ్బందిని పెట్టిన వారం అయితామని అందుకనే పొందినటువంటి లోన్లకు బ్యాంకులకు సక్రమంగా చెల్లించినట్లయితే తోటి సంఘాలకు కూడా రుణ సౌకర్యాన్ని అందించగలమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు డిఆర్డిఏ పిడి శైలజ, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్, ఏపిఎం ఫిలిప్స్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## ఫ్రైడే డ్రైడే, ఫీవర్ సర్వేపై అవగాహన కార్యక్రమం




యాడికి, మే 5 (అనంత ప్రభ)
జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం, ఫీవర్ సర్వే నిర్వహణ విధానాలపై వివరించారు. వేసవికాలంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో ఉదయం 11 గంటల లోపల పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకోవాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. అలాగే ప్రతి ఆశా కార్యకర్త వద్ద తప్పనిసరిగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఎన్ఎంలు తమకు నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలనీ, ఎంసీడీ ఫోర్ సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా, పీహెచ్ఎన్ శోభకుమారి, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం అంటే నీతి నిజాయితీ కీ మారుపేరు



అనంతపురం, మే 5 (అనంత ప్రభ)
అనంతపురం శ్రీ గీతం కాలేజీ ప్రిన్సిపాల్ మరియు ఆమె తండ్రి తమ కూతురుకు జరిగిన అన్యాయం పైన మీడియా లో వస్తున్న కథానాలపైవివర్ణ ఇస్తూ ప్రశ్నించాలని వెళ్లాను. నా దగ్గర ప్రతి రికార్డింగ్ ఉంది. ఒకవైపు విన్నారు రెండోవైపు కూడా వినాలి కదా. మీరు ఒక యాడ్ ఇవ్వండి తర్వాత మిగతాది మీరే మేనేజ్ చేసుకోండి. ఇది రాసింది నేను కాదు రవి. నేను చేసింది తప్పే అందుకే మీ కాళ్లు పట్టుకొని క్షమాపణ అడుగుతున్నా. లక్ష్మీనారాయణ అవినీతి చిట్టాను బయటపెట్టిన శ్రీ గీతం కరస్పాండెంట్ మనిషా నాయర్ .

అన్న ఇలా ఒక ఆడపిల్ల జీవితాన్ని రోడ్డుమీద వేయడం మీకు భావమేనా అని నేను ప్రశ్నించడానికి వాళ్ళ ఇంటి వద్దకు వెళ్లాను. అతను నాకు కొన్ని రోజులుగా బ్లాక్మెయిల్ చేస్తున్న రికార్డింగ్ కూడా వినిపించాను అప్పుడు ఆయన నాది తప్పు కాబట్టి మీరు కాల్ పట్టుకొని క్షమాపణ అడుగుతా అని నా కాళ్లు పట్టుకొని క్షమాపణ అడిగాడు. అంతేతప్ప నేను వాళ్ళ ఇంటికి వెళ్లి బెదిరించడం కొట్టడం చేయలేదు అతను చేసిన తప్పుకు అతను క్షమాపణ చెప్పాడని శ్రీ గీతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మనిషా నాయర్ తెలిపారు. మంగళవారం శ్రీ గీతం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనిషా నాయర్ ఆయన తండ్రి మనీ నాయర్ కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా లక్ష్మీనారాయణ మాకు బ్లాక్ మెయిల్ చేస్తూ వచ్చాడు. తనకు తాను ఒక పెద్ద జర్నలిస్టుగా చెప్పుకుంటూ తమ పత్రికకు ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తన గురించి అనవ-సరమైన రాతలు రాస్తూ బ్లాక్మెయిల్ చేశాడు. ముప్పై సంవత్సరాల వయసులో ఉన్నత చదువులు చదివి ఒక కళాశాలను స్థాపిస్తే ఎవరో హనీ ట్రాప్ లో దొరికిన మహిళలతో నాకు సంబంధాలు ఉన్నాయని ఏది పడితే అది రాసి నా జీవితాన్ని నా భవిష్యత్తును దెబ్బతీశాడు. తనకు జరిగిన అన్యాయానికి ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు. కళాశాలలో ఎంతోమంది మహిళా ఉద్యోగులు విద్యార్థులు సిబ్బంది ఉన్నారు వాళ్ళ ముందర నా పరువు ఏమి కావాలి. ఇప్పుడు మీ పత్రికకు ప్రకటన ఇస్తే మీరు రాసింది జనాలు మరిచిపోతారా అని నేను ప్రశ్నించాను. అది ఏమో నాకు తెలియదు మీరు మేనేజ్ చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చాడన్నారు. మహిళా దినోత్సవం రోజున ఒక ఐదు మంది మహిళలు మా కళాశాలకు వచ్చారు వాళ్ళు ఎవరన్నది కూడా నాకు తెలియదు అందులో నా చిన్నప్పటి టీచర్ ఉండడంతో నేను వాళ్ళని ఆహ్వానించాను. వాళ్లు నాక మహిళా దినోత్సవ సందర్భంగా నేను వారికీ పుష్పగుచ్చమిచ్చి ఫోటో దిగారు అంతకు మించి నాకు వాళ్లతో ఎలాంటి పరిచయం లేదు. ఆ ఫోటోను సోషల్ మీడియా నుంచి సేకరించి ఆమెతోపాటు నేను కూడా అదే విధంగా చేస్తున్నట్టు రాతలు రాశారు. మీ ఇంట్లో కూడా అక్క చెల్లెలు ఉంటారు వాళ్లకు కూడా ఎవరైనా ఇలా రాస్తే మీరు సహిస్తారా. నేను తప్పు చేసి ఉంటే క్షమాపణ అడగడానికి నేను సిద్ధంగా ఉన్నా. మీరు తప్పు చేసి నన్ను దోషిగా నిలబెట్టడం పద్ధతి కాదు. నా ఆవేదన వినండి నేను ఏ తప్పు చేయలేదు అలా అని నామీద ఆబాండాలు వేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు.
ఆరోజు కూడా ప్రెస్ క్లబ్ లో నావేదన చెప్పుకోడానికి వచ్చాను కానీ వాళ్ళు ఎవరు వినడానికి సిద్ధంగా లేరు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు నా కారుకు అడ్డం వచ్చారు. నేను ఇప్పటికి చెప్తున్నా నేను ఏ తప్పు చేయలేదు ఏదైనా తప్పు చేసి ఉంటే ఆధారాలతో సహా నిరూపించండి. ఇప్పటికైనా జర్నలిస్టులకు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా ఆధారాలు లేకుండా మహిళల గురించి అలా రాసి వాళ్ళ జీవితాలను రోడ్డు మీదకు వేయద్దండి.మీడియా ముంకంగా తెలిపారు.

## ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులే మిన్న అని నిరూపించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

కల్యాణదుర్గం, మే 5 (అనంత ప్రభ)
విధి ఆడిన వింత నాటకంలో ఒక నిరుపేద కుటుంబం అతలాకుతలమైంది. ఇంటి యజమాని ప్రమాదానికి గురై మంచాన పడగా, ఇల్లాలు అనారోగ్యం పాలైంది. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి 'ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్' ఆపన్నహస్తం అందించి, తామున్నామంటూ భరోసానిచ్చింది.
బాధిత కుటుంబం కన్నీటి గాథ ..
అంబేద్కర్ నగర్‌కు చెందిన బాబు ఒక సామాన్యుడు. ఇటీవల జరిగిన బైక్ ప్రమాదం ఆయన జీవితాన్ని తలకిందులు చేసింది. ఎడమ కాలు విరిగి, నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. అటు బాబు భార్య కూడా దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతుండటంతో, ఆ ఇంటా ఆకలి కేకలు మొదలయ్యాయి. కనీసం మందులు కొనుక్కోవడానికి కూడా లేని స్థితిలో ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను గమనించిన గ్రామ యువకులు, వెంటనే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించారు.
కదలి వచ్చిన ట్రస్ట్ సభ్యులు. .
యువత విన్నపానికి తక్షణమే స్పందించిన ట్రస్ట్ ప్రతినిధులు, బాబు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో తమ ఉదారతను చాటుకున్నారు.
ఆకలి తీర్చే సాయం : ఆ కుటుంబానికి మూడు నెలల పాటు సరిపడా బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు.
వైద్యానికి ఆర్థిక తోడ్పాటు : అత్యవసర మందుల నిమిత్తం రూ. 5,000/- నగదు సహాయాన్ని అందించారు. ఈ మొత్తం ఆర్థిక సాయంలో ట్రస్ట్ సభ్యులు దాసరి మురళి గారు రూ. 2,000/-, కోనాపురం వెంకటేష్ గారు రూ. 3,000/- తమ వంతు వ్యక్తిగత విరాళంగా ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు.
మచ్చుతునకగా నిలిచిన సేవ
"మనిషి కష్టంలో ఉన్నప్పుడు స్పందించని ఏ సంపదైనా వృథానే. బాబు కుటుంబం పడుతున్న ఇబ్బంది చూసి చలించిపోయాం. మా వంతు చిన్న ప్రయత్నంగా ఈ సాయం చేస్తున్నాం" అని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ గారు మరియు సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని బాబుకు ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న ట్రస్ట్ సభ్యులపై గ్రామస్తులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## శింగనమల మండల ఏంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఏంపీడీఓ భాస్కర్



శింగనమల, మే 5 (అనంత ప్రభ)
శింగనమల మండల ఏంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఏంపీడీఓ భాస్కర్ కలిసి శాలువా బొక్కే.శుభకాంక్షలు తెలియజేసిన సింగనమల నియోజకవర్గం లో .ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.ఎస్.పి. చిన్న జలల పురం.ఓబులేసు
ఈ కార్యక్రమం లో గురుగుంట్ల ఓబులేసు నాయన పల్లి ఓబులేసు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, మే 5 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని డివి కుమార్ ( మాజీ కౌన్సిలర్ ) ఆహ్వాన మేరకు ఆంధ్రా నాంచారమ్మ లో శ్రావణి,నిఖిల్ వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి, ఆయన-తోపాటు
NMDSS మాజీ ప్రెసిడెంట్ గౌరవ అధ్యక్షులు ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్,

## వికలాంగుడికి త్రీ వీలర్ స్కూటీ -- ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు



ఆదోని, మే 5 (అనంత ప్రభ)
ఆదోని నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సహకారంతో పెద్ద తుమ్మలం గ్రామానికి చెందిన వికలాంగుడు హెచ్. సైరజ్ భాను కు త్రీ వీలర్ స్కూటీ అందింది. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ను కలిసి సైరజ్ భాను తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద తుమ్మలం గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి సైరజ్ భాను ను అభినందిస్తూ, ఈ సహాయం ఆయన దైనందిన జీవితాన్ని మరింత సులభతరం చేస్తుందని తెలిపారు. ఇలాంటి సహాయం అందించడం ద్వారా ఆయనకు స్వయం ఆధారిత జీవనం గడపడానికి అవకాశం కలిగిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తామని, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు

## జనగణనపై తహసిల్దార్ ఉషారాణి సమీక్ష




యాడికి, మే 5 (అనంత ప్రభ)
పెద్దవడుగూరు మండలం రావులుడికి గ్రామ సచివాలయాన్ని తహసీల్దార్ ఉషారాణి సందర్శించి జనగణన కార్యక్రమం అమలు పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఇప్పటివరకు నమోదైన వివరాలు, సమాచార సేకరణ విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జనగణన పనులు ఖచ్చితత్వంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయి సమాచారం సేకరించాల్సిందిగా సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఎటువంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడి ఆయా పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు

యాడికి, మే 5 (అనంత ప్రభ)
యాడికి మండలంలో అంగన్వాడి ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. యాడికి మండల పరిధిలో మొత్తం 19 అంగన్వాడి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు.
అలాగే అభ్యర్థులు వివాహితులై స్థానికంగా నివాసం ఉంటేనే అర్హులని స్పష్టం చేశారు. 2025 జూలై 1 నాటికి అభ్యర్థుల వయస్సు 21 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు.దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అభ్యర్థులు తమ దరఖాస్తులను తాడపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు తెలిపారు.

